WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223


# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 115 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## ఎగుమతి కేంద్రాలుగా
# 31 జిల్లాలు

- సమ్మిళిత ఎగుమతి వృద్ధిలో తెలంగాణ
- 31 జిల్లాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
- వ్యవసాయ, హస్తకళల ఉత్పత్తులకు ఊతం కల్పించే దిశగా అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించేందుకు మార్గం
- హనుమకొండ, భువనగిరి మాత్రం దూరం




హైదరాబాద్

ప్రపంచస్థాయి కెపాసిటీ కలిగిన ఉత్పత్తులు, సేవలను గుర్తించి స్థానిక ఉత్పత్తిదారులను ఇంటర్నేషనల్ మార్కెట్లతో కనెక్టివిటీ చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాను ఒక మంచి ఎక్స్‌పోర్ట్ సెంటర్‌గా మార్చే సమ్మిళిత ఎగుమతి వృద్ధి కార్యక్రమం కింద, రాష్ట్రంలోని 31 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం సెలెక్ట్ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి - మిగతా 7లో



## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

- బీజేపీపై రాహుల్‌గాంధీ ఫైర్
- బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
- పోలీసుల చర్యల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారని రాహుల్‌గాంధీ వ్యాఖ్య
- యువత గొంతును అణచివేసే ప్రభుత్వాలు ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరిక

## మంత్రివర్గం నుంచి
# కొండా బర్తరఫ్

- తక్షణం కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ లేఖ పంపిన సీఎం
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో బర్తరఫ్ నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి సిఫార్సును ఆమోదించిన గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా
- రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి నియమాకం
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద

హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని లేఖను పంపడంతో ఆయన ఆమోదం తెలిపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించినట్లైంది. అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని - మిగతా 7లో



### రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు

రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదని వివరణ
అధిష్ఠానానికి ఇచ్చిన లేఖను మీడియాకు ఇచ్చిన సురేఖ



## క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

- ఘర్షణలకు చర్చలు, దౌత్యమే మార్గం'
- భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు
- ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలన్న ప్రధాని మోదీ.. బెల్జియం మధ్య కీలక ఒప్పందాలు



# అభివృద్ధిని అడ్డుకుంటున్నారు



- గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు
- మురుగు సమస్య లేకుండా చేస్తాం
- పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం - చేసి చూపిస్తాం
- హైదరాబాద్‌లో రెండో భారీ స్టీల్ ఫ్లై ఓవర్ ప్రారంభం
- చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామన్న సీఎం

హైదరాబాద్

గత సర్కార్ చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సకాలంలో నిధులు ఇవ్వలేదన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వేగంగా వంతెన నిర్మాణం పూర్తి చేసిందని తెలిపారు. చంచల్‌గూడ-సంతోష్‌నగర్ రెండో స్టీల్ ఫ్లైఓవర్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ఈ ప్రాంతమంతా ఓల్డ్ సిటీ కాదని ఇది ఒరిజినల్ సిటీ అని కొనియాడారు. ఒకప్పుడు హైదరాబాద్ నగర ప్రజలు ఈసీ, మూసీ నది నీళ్లు తాగేవారని, హైదరాబాద్‌కు విదేశీయులు ఎవరు వచ్చినా చార్మినార్ వద్ద షాపింగ్‌కు వస్తారని గుర్తు చేశారు. పాతబస్తీలోని ప్రతి గల్లీ, అణువణువు తనకు తెలుసునని స్పష్టం చేశారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ - మిగతా 7లో



## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

- మన వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తేనే!
- పోటీ దేశాల కంటే భారత్‌కు మెరుగైన టారిఫ్ రేట్లు ఇవ్వాలని అమెరికాకు స్పష్టం
- అనుకూల నిబంధనలు ఖరారైన వెంటనే బీటీఏ తుది వివరాలు ప్రకటిస్తామని పీయూశ్ గోయల్ వెల్లడి

## రైతుల కోసం
# పాదయాత్ర చేస్తా

- రైతు డిక్లరేషన్ హామీలేమయ్యాయి?
- కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలి
- ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశాం
- మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారు.
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లగొండ:

గతంలో నీళ్ల కోసం కోదాడ నుంచి హాలియా వరకూ కేసీఆర్ పాదయాత్ర చేశారని, ఇప్పుడు వినాయక చవిత లోపల నీటి షెడ్యూల్‌ను విడుదల చేయకపోతే అదే కోదాద నుంచి హాలియా వరకూ తాను పాద్రయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశామని విమర్శించారు కేటీఆర్ గురువారం, నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ - మిగతా 7లో

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్ఐఆర్ పెట్టినా భయపడేది లేదు



- హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణపై వివాదం
- దళితుల కోసం గొంతెత్తిన రాహుల్‌ను భయపట్టేందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్న మల్లికార్జున ఖర్గే
- ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామంటూ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలు
- హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేం
- "రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు
- విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు.

# రెడ్డి హక్కుల కోసం సెప్టెంబర్ 8న నిరసన దీక్ష

**ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో భారీ కార్యక్రమం.. పోస్టర్ ఆవిష్కరణ**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (తెలుగు జ్యోతి) :

రెడ్డి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో రెడ్ల నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు రెడ్డి జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకులు తెలిపారు. రెడ్డి జేఏసీ, ఐక్యవేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ సంయుక్తంగా చేపట్టనున్న ఈ నిరసన దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను పాపిరెడ్డినగర్ రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా ఆవిష్కరించారు. రెడ్డి జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి సమక్షంలో చైర్మన్ దొడ్ల రామిరెడ్డి, అధ్యక్షుడు ఎసిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రూ.1,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్‌ను రూ.1,000 కోట్ల నిధులతో పాలకమండలితో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రెడ్డి సమాజం కోసం కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో, అదే స్థలాన్ని తిరిగి రెడ్డి సమాజానికి కేటాయించాలని కోరారు. రెడ్డి సమాజం హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ నిరసన దీక్షను విజయవంతం చేసేందుకు తెలంగాణలోని రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. "మన హక్కుల కోసం.. మన భవిష్యత్ కోసం.. మన ఐక్యత కోసం.. మన ఆత్మగౌరవం కోసం అందరం ఒక్కటిగా ముందుకు సాగుదాం" అని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, నర్సిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితర రెడ్డి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# విస్తరణతో రోడ్డున పడుతున్న చిరు వ్యాపారుల బతుకులు

**జీవనోపాధికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని బండి రమేష్‌కు వినతి**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (తెలుగు జ్యోతి) :

రోడ్డు విస్తరణ పనులు అభివృద్ధికి బాటలు వేస్తున్నప్పటికీ.. ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కన తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల బతుకులు మాత్రం రోడ్డున పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూసాపేట డివిజన్‌లోని చిత్తారమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో రెండు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడ చాలాకాలంగా తోపుడు బండ్లు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న కార్మికులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు విస్తరణలో తమ వ్యాపార స్థలాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో తమ కుటుంబాల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిత్తారమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలకు చెందిన తోపుడు బండ్ల కార్మికులు, చిరు వ్యాపారులు గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. రోడ్డు విస్తరణను తాము వ్యతిరేకించడం లేదని, అయితే తమ జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం, అధికారులు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. తమ కుటుంబాల జీవనం కొనసాగేందుకు అనువైన స్థలాలు లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించేలా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని బండి రమేష్‌ను విజ్ఞప్తి చేశారు.



**అధికారుల దృష్టికి తీసుకెళ్తా: బండి రమేష్**

చిరు వ్యాపారులు, కార్మికుల సమస్యలను బండి రమేష్ సానుకూలంగా విన్నారు. వారి ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, జీవనోపాధి కోల్పోకుండా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులతో పాటు చిరు వ్యాపారుల జీవనోపాధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు ప్రకాష్ ముదిరాజ్, బాలరాజు, చును పాషా, గోవింద్ గౌడ్, రమణ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం

**నేడు బాలానగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

బాలానగర్, సెప్టెంబర్ 03 (తెలుగు జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాలానగర్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్‌లో ఉన్న కార్పొరేటర్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం ఉదయం 8:30 గంటలకు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజల తరఫున ఈ నిరసన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**ప్రజల సమస్యలపై గళమెత్తనున్న బీఆర్ఎస్**

ఆరు గ్యారంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ నిరసన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రజల తరఫున నిరసనలో పాల్గొననున్నట్లు ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. భారీగా తరలిరావాలని పిలుపు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆవుల రవీందర్ రెడ్డి కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, మొహమ్మద్ ఖాజా, కృష్ణమూర్తి, జేరిపోతుల రవీందర్ రావు, రత్నం, మహంకాళి సూర్యనారాయణ, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# చేగూర్‌లో దేవుని కళ్యాణ వేడుకలు.. హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**పాల్గొన్న మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్**

**వార్డు సభ్యురాలు సోలిపేట విఘ్నేశ్వరి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో వార్డు సభ్యురాలు సోలిపేట విఘ్నేశ్వరి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో దేవుని కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం, చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, బుగ్గొనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, చేగూర్ రేషన్ డీలర్ ఎం. శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ నగర్‌లో నిరుపేద కుటుంబానికి బలరాం యాదవ్ ఆర్థిక సాయం



**బ్రెయిన్ స్ట్రోక్‌తో కాశీం వల్లి మృతి.. కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం**

**కుటుంబానికి అండగా నిలిచిన బలరామ్ యాదవ్**

**ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

తెలుగుజ్యోతి, కొండాపూర్ సెప్టెంబర్ 3:

శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి ఈ ఘటన మరింత భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన బలరామ్ యాదవ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## హామీల అమలెక్కడ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరుబాట..




**100 రోజుల్లో చేస్తామన్న హామీలు.. 1000 రోజులు దాటినా అతీగతీ లేదు: తుమ్మల పాండురంగా రెడ్డి**

పటాన్‌చెరు: సెప్టెంబర్ 3 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన 'కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు మాత్రం అడుగు ముందుకు పడటం లేదని తుమ్మల పాండురంగా రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్‌తో పాటు యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. '100 రోజుల్లో హామీలను అమలు చేస్తాం' అని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు 1000 రోజులు దాటినా మాట నిలబెట్టుకోలేకపోయిందని తుమ్మల పాండురంగా రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి పాలన సాగిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, విద్యార్థులు, యువత, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అభిజిత్ వీణా పుత్రుడు అన్విత్ నామకరణ మహోత్సవం...

**కార్యక్రమంలో పాల్గొనీ ఆశీర్వదించిన డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్..**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 3:



అభిజిత్ వీణా దంపతులు వారి స్వగృహంలో అత్యంత వైభవంగా నిర్వహించిన వారి తనయుడు చిన్నారి అన్విత్ ఉయ్యాల మరియు నామకరణ (బారసాల) మహోత్సవ కార్యక్రమానికి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన చిన్నారికి ప్రత్యేక పూజల అనంతరం దివ్య ఆశీస్సులు అందజేస్తూ.. చిన్నారికి ఆయురారోగ్యాలు, ఉన్నత భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, సతీష్ ,ప్రసాద్, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారిని దీవించారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలనకు అమీన్‌పూర్‌లో సంబరాలు






**కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ..**
**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**

పటాన్‌చెరు: సెప్టెంబర్ 3 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమీన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సందర్భంగా అమీన్‌పూర్‌లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనడం ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై ఉన్న స్పందనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18 న గుంటూరు లో జరుగనున్న రాష్ట్ర మహా సభలకు పెద్ద ఎత్తున తరలి రావాలి

## యూనియన్ జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి "వరహా నరసింహులు"

తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం జిల్లా:



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ -సమాఖ్య /శ్రీకాకుళం యూనియన్ బలోపేతం కొరకు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు గురుగుబెల్లి వరహా నరసింహులు ఈరోజు ఉదయం 10 గంటలకు దత్తాత్రేయ గుడి ప్రాంగణం లో ఆ యూనియన్ కు చెందిన జిల్లా కమిటీ సభ్యుల తో సమావేశనును ఏ ర్పాటు చేయ టము జరిగింది. ముఖ్యం గాఆ సమావేశములో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో గుంటూరు లో జరుగ నున్న రాష్ట్ర మహా సభ లకు గాను (ఏపీడబ్ల్యూజేఎస్) శ్రీకాకుళం జిల్లా లో గల జర్నలిస్ట్ మిత్రులు అందరికీ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టులు అక్రి డేషన్స్, జర్నలిస్టులకు నెల నెలా కనీసం 10వేలు రూపాయలు పింఛన్ సదుపాయము కల్పించే దిశ గా... ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు స్వయం గా... ప్రభుత్వం నకు రీప్రజెంటేషన్ ఇవ్వటం జరుగుతుంది అనీ సమావేశములో అధ్యక్షులు నరసింహులు పేర్కొన్నారు. అలానే... జర్నలిస్టు వృత్తి లో... పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్ట్ కీ కనీసం 3సెంట్లు కు తగ్గ కుండా,ఇళ్ల స్తలము కేటాయించి ఇవ్వాలనీ ఆ స్థలములో పక్కా"ఇళ్ళు "నిర్మించి ప్రభుత్వమే ఇవ్వా లనీ.. ఇలా శ్రీకాకుళం జిల్లా లో.. పని చేస్తున్న జర్నలిస్ట్ లు అందరికీ.కనీస మౌలిక సదుపాయములు కల్పించే విధంగా... నేరుగా మన ముఖ్య మంత్రి ని కలసి ఆ యూనియన్ కు చెందిన రాష్ట్ర నాయకులు "రిప్ర జెంటేషన్ "ఇవ్వటం జరుగుతుంది అనీ ఆ యూనియన్ కు చెందిన శ్రీకాకుళం జిల్లాఅధ్యక్షులు నరసింహులు ఆ సమావేశములో పేర్కొన్నారు. కావున మన శ్రీకాకుళం జిల్లా నుండి.. జర్నలిస్టు లు మిత్రులు సెప్టెంబర్ 18న గుంటూరు లో జరుగ నున్న 'ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ -సమాఖ్య /యూనియన్ రాష్ట్ర మహా సభ లకు గాను పెద్ద ఎ త్తున తరలి రావాలనీ... ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు జర్నలిస్ట్ మిత్రులను కోరారు.

# కాంగ్రెస్ హామీల అమలులో తీవ్ర జాప్యం

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమంటూ బీఆర్ఎస్ ఆగ్రహం**
**మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో భారీ నిరసన, ర్యాలీ**

తెలుగుజ్యోతి । శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03:






కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు శేరిలింగం పల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని శేరిలింగంపల్లి, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్, ఆదర్శనగర్, ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో నిరసనలు, భారీ ర్యాలీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు.
మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలతో పాటు మహిళలకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలకులు కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని రవి యాదవ్ స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలివెళ్లి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## కొండాపూర్ మండలంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ.




**డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 3 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం 1000,రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కొండాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ,ప్రజాప్రతిథులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ మండల పార్టీ అధ్యక్షులు ,పి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ర్యాలీ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రాజా పాలన లో సంక్షేమ పథకాలను, ప్రజల్లోకి తీసుకు పోవడానికి ర్యాలీ కొనసాగుతుందన్నారు . కాంగ్రెస్ ప్రజా పాలన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, అదనపు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువ నిర్మాణం, మంచినీటి సౌకర్యం,అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఎల్ శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్, వెంకటేశం గౌడ్ మాజీ సర్పంచ్, నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు, అనిల్ మల్కాపూర్ సర్పంచ్ మాజీ సర్పంచ్ నర్సింలు, టి రాజు మార్కెట్ కమిటీ సభ్యులు, డి జానయ్య, జి వినీత్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, కొండాపూర్ మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు.

## కాంగ్రెస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు.




**శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై భగ్గుమన్న ప్రజాగ్రహం.**
**పొట్ట నరేందర్ యాదవ్ నాయకత్వంలో భారీ నిరసన ర్యాలీ -- రచ్చబండకు పోటెత్తిన ప్రజలు**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయం, నెరవేరని హామీలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి గ్రామం కేంద్రంగా నిర్వహించిన ర్యాలీ, రచ్చబండ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. "1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. శేరిలింగంపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ తారానగర్, హుడా ట్రేడ్ సెంటర్ తదితర ప్రాంతాల మీదుగా కొనసాగింది. బీఆర్ఎస్ జెండాలు, నినాదాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. ప్రజలు, యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పొట్ట నరేందర్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు. "ప్రజల సమస్యలకు సమాధానం చెప్పకుండా 1000 రోజుల విజయోత్సవాల పేరుతో ప్రచారం చేసుకోవడం కాదు... ప్రజల మధ్యకు వచ్చి వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా , మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల భారీ స్పందనతో ర్యాలీ, రచ్చబండ కార్యక్రమం విజయవంతమైందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. "1000 రోజుల ప్రచారం కాదు... 1000 రోజుల ప్రజల బాధలకు సమాధానం చెప్పాలి" అంటూ శేరిలింగంపల్లి గళం మార్మోగింది.

# కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి?








**వెయ్యి రోజులు దాటినా విద్యార్థులు, యువతకు ఎదురుచూపులేన..**
**జీవో 97 రద్దు చేయాలి.. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి:**
**మాద్రి పృథ్వీరాజ్ పటాన్‌చెరు:**

సెప్టెంబర్ 3 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

ఎన్నికల సమయంలో హామీలతో ఊరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ ఆరోపించారు. "కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడ?" అని ప్రశ్నిస్తూ విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ నిరసనకు దిగింది. కాంగ్రెస్ పార్టీ 420 హామీలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డితో కలిసి మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. హామీలను నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని, విద్యార్థులు, యువత హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, విద్యార్థులు, ఎంవీపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలులో తీవ్ర జాప్యం

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్**
**ప్రభుత్వమంటూ బీఆర్ఎస్ ఆగ్రహం**
**మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో భారీ నిరసన, ర్యాలీ**

తెలుగుజ్యోతి । శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్, ఆదర్శనగర్, ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో నిరసనలు, భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలతో పాటు మహిళలకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలకులు కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన









మాటను నిలబెట్టుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని రవి యాదవ్ స్పష్టం చేశారు.
అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలివెళ్లి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల ఉత్పత్తుల కంటే భారత్ వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తే అమెరికాతో వెంటనే ఒప్పందం కుదుర్చుకుంటామని అన్నారు. బీటీఏ తుది వివరాలను అప్పుడే ప్రకటిస్తామని తెలిపారు. గురువారం దిల్లీలో నిర్వహించిన 'లీవరేజింగ్ ఎఫ్‌టీఏస్ అవుట్‌రీచ్' జాతీయ వర్క్‌షాప్‌లో పీయూశ్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటికే భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యాపారులకు గణనీయమైన ఎగుమతి అవకాశాలను తెరుస్తున్నాయని పీయూశ్ గోయల్ తెలిపారు. రానున్న నెలలు, సంవత్సరాల్లో మరిన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పూర్తి చేసుకునే దిశగా భారత్ ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో, చిలీ, బ్రెజిల్ నేతృత్వంలోని మెర్కోసూర్ కూటమి, సదరన్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ (ఎస్?ఏసీయూ), గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ), ఇజ్రాయెల్ తదితర దేశాలు, కూటములతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తొమ్మిది దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల ప్రపంచ వాణిజ్యంలో దాదాపు మూడింట రెండొంతుల మార్కెట్‌లోకి భారత్ వస్తువులకు నేరుగా ప్రవేశం లభిస్తోందని




వెల్లడించారు.

**కీలక అంశాలపై చర్చలు**

భారత్, అమెరికా కొంతకాలంగా పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి. ఇటీవల అమెరికా వాణిజ్య ప్రతినిధి అంబాసిడర్ జేమీసన్ గ్రీర్ జూన్ 22 నుంచి 24 వరకు దిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా పీయూశ్ గోయల్‌తో కలిసి బీటీఏకు సంబంధించిన కీలక అంశాలను సమీక్షించారు. ఇరు దేశాల మధ్య మార్కెట్ యాక్సెస్, డిజిటల్ వాణిజ్యం, సరఫరా వ్యవస్థ స్థిరత్వం, నాన్-టారిఫ్ అడ్డంకుల తగ్గింపు, వ్యూహాత్మక రంగాల్లో సహకారం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు ఇరు దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు. వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా సమతుల్యమైన, వాణిజ్యపరంగా అర్థవంతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్న నిబద్ధతను ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

**ఫిబ్రవరిలోనే ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్**

భారత్, అమెరికా ఈ ఏడాది ఫిబ్రవరిలో పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన ఇంటరిమ్ అగ్రిమెంట్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించాయి. అదే సమయంలో విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. జూన్‌లో అమెరికా వాణిజ్య ప్రతినిధి నేతృత్వంలోని బృందం భారత్‌కు రావడంతో చర్చలు మరింత ముందుకు సాగాయి. అయితే తుది ఒప్పందం విషయంలో భారత్ తన పోటీ దేశాలతో పోలిస్తే మెరుగైన సుంక ప్రయోజనాలపై పట్టుబడుతున్నట్లు గోయల్ తాజా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

**భారీగా పెరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం**

అమెరికా భారత్‌కు అత్యంత కీలకమైన వాణిజ్య భాగస్వాముల్లో ఒకటి. 2025లో ఇరు దేశాల మధ్య వస్తు వాణిజ్యం మొత్తం 149.42 బిలియన్ డాలర్లకు చేరింది.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు






తెలుగు జ్యోతి న్యూస్ సురారం, సెప్టెంబర్ 3:

సురారంలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కేరింతలు, సందడి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.వై. రాజేష్ కుమార్ గారు మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితం, బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మాన్ని కాపాడటం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, ప్రేమ, ఐక్యత, సత్యం వంటి విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు విజయవంతంగా, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## డ్రగ్స్‌పై జీడిమెట్ల పోలీసుల ఉక్కుపాదం..
## గంజాయి సేవిస్తున్న ముగ్గురి పట్టివేత



**షాపూర్‌నగర్‌లో జీడిమెట్ల పోలీసుల తనిఖీలు**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల, సెప్టెంబర్ 3:

గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయం సమీపంలోని పైప్‌లైన్ రోడ్డులో ఉన్న పార్కింగ్ ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి సేవిస్తున్న ముగ్గురిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని లిరామ్‌కొల్లి సంగమేష్ (25), అవిజే నితిన్ (29), దాశర్తి గణేష్ కుమార్ (24)లిగా గుర్తించారు. అనంతరం పోలీసులు వారి మూత్ర నమూనాలను డ్రగ్ టెస్టింగ్ కిట్ ద్వారా పరీక్షించగా, గంజాయి (కేనబిస్) సేవించినట్లు పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. మధ్యవర్తుల సమక్షంలో అవసరమైన ప్రక్రియను పూర్తి చేసిన పోలీసులు, ముగ్గురినీ జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్ఐఆర్ పెట్టినా భయపడేది లేదు

ఉత్తరాఖాండ్ హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో జరిగిన శుద్ధీకరణపై వివాదం కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదవ్వడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్?ను భయపెట్టడం, మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా కాంగ్రెస్ భయపడబోదని స్పష్టం చేశారు. ఈ మేరకు దిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు.
హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేమని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇది అంటరానితనానికి సంబంధించిన ఘటనగా అభివర్ణించారు. దళితులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై రాహుల్ నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నారని ఆయన చెప్పారు. అలాంటి నాయకుడిపై కేసులు పెట్టి ఆయన గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్?ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.
"రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు. విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు. దళితుల కోసం పోరాడుతున్న నాయకుడిని ఎఫ్ఐఆర్?లతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ భయపడదు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# తెలంగాణకు కాపలా కుక్క ఏమైంది..?






**కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై 1000 రోజులు బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 3 (తెలుగు జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ విమర్శించారు. తెలంగాణకు కాపలా ఉంటానన్న కేసీఆర్ ప్రస్తుతం తన ఫామ్‌హౌస్‌కే కాపలా కాస్తున్నారని ఎద్దేవా చేశారు.

షాద్‌నగర్ పట్టణంలో గురువారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన, సభ నిర్వహించారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి స్థానిక చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ఉన్నట్లుగా రూపొందించిన ఫ్లెక్సీలతో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని బీఆర్ఎస్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

**1000 రోజులుగా ఫామ్‌హౌస్‌కే పరిమితి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రగతి భవన్ ముందు కంచె తొలగించి ప్రజా భవన్‌గా మార్చి దొరల అహంకారానికి ముగింపు పలికిన ప్రజా ప్రభుత్వానికి నేటితో 1000 రోజులు పూర్తయ్యాయని అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

“తెలంగాణకు కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్.. తన కుటుంబ ఫామ్‌హౌస్‌కే కాపలా ఉన్నారు” అని శంకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ 1000 రోజుల్లో రూ.కోటి 24 లక్షల 40 వేల జీతం తీసుకున్నారని, ప్రభుత్వ ఉద్యోగి విధులకు హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటారని, మరి కేసీఆర్ విషయంలో ఏం చేయాలని ప్రశ్నించారు.

ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్‌కు భద్రత, నివాసం, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు తదితర సౌకర్యాల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఈర్ష్య, ద్వేషాలతో ప్రజా ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని వీర్లపల్లి శంకర్ ఆరోపించారు.




తెలంగాణను ధనిక రాష్ట్రంగా అప్పగిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో భారీగా అప్పులు చేశారని, వాటి అసలు, వడ్డీల చెల్లింపులకే ప్రతినెలా వేల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తోందని అన్నారు.

**పదేళ్ల హామీల సంగతేంటి..?**

కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోలేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

“దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీ ఏమైంది? గిరిజనులు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఎక్కడ? పేదలకు మూడెకరాల భూమి ఏమైంది?” అని ప్రశ్నించారు.

కేసీఆర్ కుటుంబంలోని పలువురికి పదవులు ఇచ్చుకుని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంపై గతంలో చేసిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ హామీ ఏమైంది?**

షాద్‌నగర్ నియోజకవర్గానికి కీలకమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం “కుర్చీ వేసుకుని కూర్చుంటా” అని గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు.80 వేల పుస్తకాలు చదివిన మేధావిగా చెప్పుకునే కేసీఆర్.. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు మాత్రం గత పదేళ్ల పాలనను మరిచిపోలేదని అన్నారు. ఎదుటివారిపై విమర్శలు చేసే ముందు గతంలో తాము ఏం చేశామో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి” అని సూచించారు. రాజకీయాల్లో అధిష్టానం దృష్టిలో పడేందుకు కొందరు నాయకులు విలువలు దిగజార్చుతున్నారని ఆరోపించారు.యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తాండ్ర విశాల, శ్రావణ్ రెడ్డి, పంది వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రఘు నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.సింగిల్ విండో చైర్మన్లు పసుల బుచ్చయ్య, చల్ల శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అంబటి ప్రభాకర్; మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయ్‌కల్ శ్రీనివాస్, దేపల్లి కుమారస్వామి గౌడ్, ఆకోగురి పురుషోత్తం రెడ్డి, అన్మగల్ల రమేష్, ఎల్లారం శేఖర్ రెడ్డి, జాకరం చంద్రశేఖర్; పట్టణ



అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, జాండాగూడెం సుదర్శన్ గౌడ్; మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,కౌన్సిలర్లు రాజు నాయక్, కొప్పునూర్ ప్రవీణ్, మురళీమోహన్ అప్పి, పెంటయ్య, బచ్చలి నరేష్; తాలూకా కాంగ్రెస్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల అనిల్; కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, జమ్రుత్ ఖాన్, ధంగు శ్రీనివాస్ యాదవ్, కేకే కృష్ణ, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీను నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కందివనం సూర్యప్రకాశ్, అంబటి ప్రభాకర్, ఖాదర్ ఘోరీ, అంజాద్ ఘోరీ, చేగురి రాజేందర్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, జాంగారి రవి, సోలిపుర్ శ్రీశైలం గౌడ్, గోధ మధవులు యాదవ్, అన్నారం రఘు గౌడ్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, కరుణాకర్, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాం, జామల్‌పూర్ చందూలాల్, ముబారక్, సింగాపగా అనిల్ కుమార్, దాకం మనీష్, రవితేజ చిన్న, జాంగారి జంగయ్య, హైదర్ ఘోరీ, లయక్ బాయి, సత్యనారాయణ రెడ్డి, విఘ్నేష్ రెడ్డి, బాలు నాయక్, పుల్లారెడ్డి, లింగరం యాదయ్య, మల్లేష్ గౌడ్, తంగేడ్‌పల్లి శంకర్, శర్ఫొద్దిన్, నిరటి వాసు, కత్తి చంద్రశేఖర్, గంగనమోని సత్తయ్య,మహిళా కాంగ్రెస్ నేతలు రజిత, భాగ్యలక్ష్మి; యువజన కాంగ్రెస్ నేతలు శ్రీనాథ్, అనిల్, వంశీ, నరేందర్; సర్పంచుల సంఘం నేతలు శివశంకర్ రెడ్డి, కొమ్ము కృష్ణ; సర్పంచులు వెల్‌జర్ల ఆర్. బాబు నాయక్, ర్యాకల్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, చందు నాయక్, యాదగిరి, తేజ్య నాయక్, సత్యనారాయణ, నర్సింహులు, రాజు నాయక్, సురేష్ రెడ్డి, చందు నాయక్, రాజు నాయక్, మంకల శ్రీశైలం, శివ రాములు, భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఆరు మండలాల నాయకులు, యువజన కాంగ్రెస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ధర్నా

**కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ ధర్నా.. కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర ఆరోపణలు**

**డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవినీతిపై విచారణ జరపాలి: బీఆర్ఎస్ నేతలు**

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, జీవో 59 కింద భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హత కలిగిన పేదలకు రాజకీయాలకు అతీతంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు దక్కాల్సిన ఇళ్లను అనర్హులకు కేటాయిస్తున్నారంటూ ఆరోపించారు. ఇళ్ల కేటాయింపుల్లో దళారుల ప్రమేయం, అవినీతి జరిగిందనే ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు.

**జీవో 59 దరఖాస్తులను పరిష్కరించాలి**

జీవో 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి అర్హులైన పేదల ఇళ్లను, స్థలాలను




క్రమబద్ధీకరించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

**ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలి**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి దరఖాస్తుదారుల నుంచి రూ.10 వేల చొప్పున వసూలు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎక్కడ ప్రభుత్వ భూమి కేటాయించారు? ఎన్ని ఇళ్లు నిర్మించనున్నారు నిర్మాణాలు ఎప్పటిలోగా పూర్తవుతాయి లబ్ధిదారులకు ఎప్పుడు అందజేస్తారు అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల పేరుతో కొందరు దళారులు పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు జీవో 59 క్రమబద్ధీకరణ దరఖాస్తులను పరిష్కరించాలని కోరుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైడ్ ఆఫ్ భారత్ నేషనల్ అవార్డు గ్రహీత గోప్లారం డీ ప్రేమానందం.

ప్రజా సమస్యలే తన అజెండా పేద ప్రజలే తన కుటుంబం.
సామాజిక ఉద్యమ నేత, డీ ప్రేమానందం కు
ప్రైడ్ అఫ్ నేషనల్ అవార్డు ప్రధానం.
రైతులు ,విద్యార్థులు, పేదలు, గ్రామీణ ప్రజల
సంక్షేమం కోసం మూడు దశాబ్దాలుగా సేవలు.
తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర, నిరాహార
దీక్షలు రాస్తారోకోలు ధర్నాలు, నిరంతర పోరాటం.
అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వ ,ప్రైవేటు ఆసుపత్రిలో
చేర్పించి వైద్య సేవలను చేయించిన డీ ప్రేమానందం.
కరోనా సమయంలో అనారోగ్య పారిన పడిన వారికి
ఆక్సిజన్, మెడిసిన్స్ అంద చేయించిన, డీ ప్రేమానందం.
సమ సమాజ నిర్మాణం కోసం, అంటరానితనం,
కుల నిర్మూలన, కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త.
అనాధలు మరియు వృద్ధుల కోసం, సేవలందించిన, డీ ప్రేమానందం.
మహిళా హక్కుల కోసం, పేదరిక నిర్మూలన
కోసం, ఉద్యమాలు చేపట్టిన నాయకులు.
స్వతంత్ర ఉద్యమం కోసం, మహనీయుల త్యాగాలను సమాజానికి
తెలియజేయడం కోసం కృషిచేసిన నాయకులు.







**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 3 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన, డీ ప్రేమానందం సుమారుగా గత 30 సంవత్సరాలుగా, మూడు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్తగా సామాజిక సేవ చేసిన ప్రేమానందం. ప్రజా సంక్షేమం, విద్యార్థుల హక్కులు, గ్రామీణ అభివృద్ధి, విద్యుత్ సమస్యలపై ,మంచినీటి సమస్య, పేదరిక నిర్మూల కోసం, అంటరానితనం నిర్మూలన కోసం, ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించిన సామాజిక సేవకులు ప్రేమానందం కు అరుదైన గౌరవం దక్కింది. ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక (ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డు కు ఎంపికయ్యారు.) అవార్డు ఇవ్వడం జరిగింది. మారుమూల చర్ల గోపులారం గ్రామానికి చెందిన, డీ ప్రేమానందం వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. వారి తల్లిదండ్రులు స్వర్గీయ శాంతమ్మ రత్నయ్య దంపతుల తృతీయ సంతానం గా జన్మించి చిన్ననాటి నుంచే విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ పట్ల ప్రత్యేక ఆకర్షణ, ఆసక్తికరచారు. వారి తండ్రిగారైన డీ రత్నయ్య గారు మల్లేపల్లి, మరియు గోపులారం పంచాయతి మెంబర్ గా సుమారు 50, సంవత్సరాల పాటు పని చేసినారు. వారి కుమారుడైన డీ ప్రేమ ఆనందం వారి తండ్రిగారు రత్నయ్య ను ఆదర్శంగా తీసుకొని వారి వారసులు గా ప్రేమానందం సామాన్య ప్రజల కష్టాలను, సమస్యలను, తన కష్టాలుగా భావిస్తూ వారి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. మహనీయుల ఆశలకు అనుగుణంగా వారి సిద్ధాంతాలను అనుసరిస్తూ సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాలలో పనిచేశారు. మల్లేపల్లి పంచాయతీ పరిధిలో గల వివిధ ఫ్యాక్టరీల ద్వారా, కలుషితమైన వాటర్ మల్లేపల్లి చెరువులోకి వదిలితే వారిని నిలదీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు పోయారు. రబ్బరు కంపెనీల ద్వారా వాయు కాలుష్యం ఏర్పడితే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరినారు. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ రవాణా సౌకర్యం కోసం కృషి చేసినారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫార్మేషన్ రోడ్లు, సిసి రోడ్ల మంజూరు ,మురికి కాలువ నిర్మాణం కోసం, మంచినీటి సమస్య తీర్చడం కోసం, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కోసం, విద్యుత్ స్తంభాల కోసం, రైతుల పొలాల వద్దకు ఫార్మేషన్ రోడ్లు నిర్మించడం కోసం అనేక అభివృద్ధి సంక్షేమాల కోసం కృషి చేశారు. గ్రామంలో శ్రమదానంలో భాగంగా మురికి కాల్వలు శుభ్రం చేయడం, మురికి కాలంలో క్రిమిసంహారక క్రిమి కీటకాలమందు పిచికారి మందు మురికి కాలువలపై స్ప్రే చేయించడం, విధి దీపాలు ఏర్పాటు చేయించడం, ముళ్ళ పొదలను తొలగించడం, గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించడం లో చురుకైన పాత్ర పోషించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ కమిషన్ మానిటరింగ్ డైరెక్టర్ గా, రాజకీయ పార్టీల్లో , అధికార ప్రతిపక్ష పార్టీలో పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేసినారు. విద్యార్థినీ విద్యార్థుల సంక్షేమం కోసం చేసిన సేవలు ప్రశంసలు అందుకున్నాయి.

తెలంగాణ ఉద్యమంలో కూడా కీలకపాత్ర పోషించిన ప్రేమానందం తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఉద్యమ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. నేటికీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను కలుస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు. కుల ,మత, వర్గబేదాలకు అతీతంగా అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయడం ఆయన ప్రత్యేకత. ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు గౌరవ( ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డు)ను ప్రధానం చేశారు.

లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మరియు వారి టీం ప్రతినిధులు లైన్ డాక్టర్ గూడూరు చిన్నారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లైన్ డాక్టర్ షేక్ కుసానా బేగం, తదితరులు డి ప్రేమానందం కు ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డు అందించి మెమెంటో ఇచ్చి శాలువాతో సత్కరించి సప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డు ప్రధానం చేశారు.







# పేదల కంచంలో సన్న బియ్యం.. ప్రతి అర్హుడికి రేషన్ కార్డు

**శేరిలింగంపల్లిలో 61,482 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**
**అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
**జనాభాకు అనుగుణంగా మరిన్ని రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 3 (తెలుగుజ్యోతి):**

పేద ప్రజలకు సంక్షేమ పథకాలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఏఎస్ఓ పుల్లయ్య, తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం అందించడం గొప్ప నిర్ణయమని అన్నారు. ఒకప్పుడు ఉన్నత కుటుంబాలకే పరిమితమైన సన్న బియ్యం నేడు పేదవాడి కంచంలోకి చేరిందని పేర్కొన్నారు. పేదల కోసం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 61,482 రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు గాంధీ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రజలు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డులు పొందాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకురావడంతో పాటు సాంకేతికతను వినియోగించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు గాంధీ వివరించారు. కార్డులో క్యూఆర్ కోడ్‌తో పాటు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరిచారని తెలిపారు. ప్రజలకు సులభంగా ఉపయోగపడేలా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు చెప్పారు.




పేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రైతులు సన్న రకాల వరి పంటను అధికంగా సాగు చేసేలా నగదు ప్రోత్సాహకాలు అందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న దూరదృష్టితో కూడిన నిర్ణయమని గాంధీ అన్నారు. పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని గాంధీ అధికారులను కోరారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా రేషన్ దుకాణాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎగుమతి కేంద్రాలుగా 31 జిల్లాలు

-మొదటిపేజీ తరువాయి

దానికి సంబంధించిన సమాచారాన్ని పంపించింది. గతంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి స్కీమ్? ఉండగా దానిని విస్తరించి ఎగుమతి కేంద్రాల జిల్లాలు (డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్) అనే మంటి ప్రోగ్రామ్?ను చేపట్టింది. గత జూన్‌లో ప్రారంభించిన ఈ స్కీమ్? కింద అమలు కోసం జిల్లాలు–అనువైన ఉత్పత్తుల జాబితాను కేంద్రం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు జిల్లాల ప్రత్యేకతలను పంపింది. హనుమకొండ, యాదాద్రి భువనగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాలు ఈ పథకం కింద ఎంపిక అయ్యాయి.

ఏం చేస్తారంటే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంస్థలు, పరిశ్రమలను ఒకే ప్లాట్?ఫామ్?పైకి తెచ్చి ఇంటర్నేషనల్ మార్కెట్లతో అనుసంధానించడం ద్వారా ఉపాధి కల్పనకు మరింత ఉపయోగకరంగా ఊతమిచ్చేందుకు ఇది తోడ్పాటును అందించనుంది. ప్రతి జిల్లా నుంచి ప్రత్యేకమైన ఉత్పత్తులను ఎంపిక చేసి, వాటికి బ్రాండ్ గుర్తింపు కల్పించి, ఎక్స్?పోర్ట్? చేసేందుకు ప్రోత్సహిస్తారు. దీని కింద రాష్ట్రస్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటు చేస్తారు. జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రారంభించి ప్రక్రియను చేపడతారు.

**జిల్లాలు ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు**

ఆదిలాబాద్ : డోక్రా కళోత్పత్తులు, ఫర్నిచర్, సోయాబీన్, పత్తి
కుమురంభీం ఆసిఫాబాద్ : పత్తి, చిరుధాన్యాలు
నిర్మల్ : పసుపు, నిర్మల్ బొమ్మలు, చిత్రాలు
మంచిర్యాల : మామిడి, పత్తి
జగిత్యాల: మామిడి, పసుపు, బియ్యం, బంగారు ఆభరణాలు
కరీంనగర్ : బియ్యం, కరీంనగర్ వెండి ఫిలిగ్రీ, గ్రానైట్
పెద్దపల్లి : కలప ఫర్నిచర్, బయో ఫ్యూయల్
రాజన్న సిరిసిల్ల : చేనేత, పవర్‌లూమ్ వస్త్రాలు
జయశంకర్ భూపాలపల్లి : మిరప, చెక్క కళాకృతులు
నిజామాబాద్ : పసుపు, బియ్యం, విత్తనాలు, చక్కెర
కామారెడ్డి : ఆయిల్‌పామ్, కోడి మాంసం, కోడిగుడ్లు
వరంగల్ : చేనేత తివాచీలు, మామిడి, బియ్యం, మొక్కజొన్న, రెడీమేడ్ వస్త్రాలు
జనగామ : బియ్యం, ఇత్తడి కళాఖండాలు, పెంబర్తి లోహకళ
మహబూబాబాద్ : మామిడి, మిరప, పసుపు
ములుగు : మిర్చి పంట
ఖమ్మం : మామిడి, మిరప, గ్రానైట్, బొగ్గు
భద్రాద్రి కొత్తగూడెం : స్పాంజ్ ఐరన్, అటవీ ఉత్పత్తులు, మిర్చి
నల్గొండ : బియ్యం, పత్తి
సూర్యాపేట : పండ్లు, సిమెంట్
మహబూబ్‌నగర్ : మామిడి, జొన్న, జనరల్ ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, ఖనిజాలు
నాగర్‌కర్నూల్ : మామిడి, వేరుశెనగ, రెడీమేడ్ వస్త్రాలు
నారాయణపేట : చేనేత చీరలు, వస్త్రాలు
జోగులాంబ గద్వాల : చేనేత చీరలు
వనపర్తి : మామిడి, వేరుసెనగ
హైదరాబాద్ : రత్నాలు, ఆభరణాలు, ముత్యాలు
మేడ్చల్–మల్కాజిగిరి : బయోటెక్ ఉత్పత్తులు
రంగారెడ్డి : మామిడి, బిస్కెట్లు, ఆహారశుద్ధి ఉత్పత్తులు
వికారాబాద్ : కందులు, జరీ చీరలు, ఎంబ్రాయిడరీ వస్త్రాలు
మెదక్ : దుబ్బాక వస్త్రాలు, టెక్స్‌టైల్స్, కోళ్ల దాణా
సంగారెడ్డి : మామిడి, జనరల్ ఇంజినీరింగ్ ఉత్పత్తులు, విత్తనాలు
సిద్దిపేట : పత్తి, జిన్నింగ్

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి లేఖ రాయడం, దానికి గవర్నర్ ఆమోదంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది.

**పీసీసీ సీరియస్**

పరకాల టికెట్ ఆశిస్తున్న కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే హస్తం నేతలు అంటున్నారు. పరకాల సిట్టింగ్ మీూా రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత గత నెల 19న కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది.

**వాదనలు, వివరణలు**

సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ.. ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకి తాను బాధ్యురాలిని కాదని క్రమశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది.

**హస్తినకు చెందిన పంచాయితీ**

తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ హస్తినలో పార్టీ హైకమాండ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటుబ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరించకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు.

"నన్ను బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నా కుమార్తె స్వతంత్ర మహిళ ఆమె వ్యాఖ్యలు ఆమెవే" – కొండా సురేఖ

**కీలక పదవుల్లో మార్పులు**

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

## హైకమాండ్‌ను రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి

# నన్ను బర్తరఫ్ చేయించారు



మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు. మీడియాకు ఇచ్చిన నోట్‌లో ఊరు, పేరు లేదు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.

తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

"సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదవులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది" – కొండా సురేఖ

మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.

**ప్రజల్లో వ్యతిరేకత ఉంది**

మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేగా కొనసాగుతా**

క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిదని సూచించారు. తాను పునరాలోచించుకోమని చెప్పనని, పార్టీ తీరు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలని, రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. తనవైపు ఒక వేలు చూపితే రేవంత్‌రెడ్డి వైపు నాలుగువేళ్లు చూపుతాయని ఎద్దేవా చేశారు. ప్లాన్–బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదనిఎమ్మెల్యేగా కొనసాగుతానని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

**ఇంకా ఆలోచించుకోలేదు**

తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్‌ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు.

**సంతోషంగా ఉంది**

తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. "నన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు. నా వివరణ వినకుండా నేరుగా తొలగించటం సరికాదు. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నేను తప్పు చేయలేదు. నాకు పశ్చాత్తాపం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలి. వైఎస్‌ఆర్ తర్వాత రేవంత్‌రెడ్డినే ఎక్కువ అభిమానించాను. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని నేనే ముందు కోరుకున్నా. నాపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నా. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదు. నా వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరం. నా కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదు"

## అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

పేరు చాలా దేశాల్లో సుపరిచితమన్న రేవంత్ రెడ్డి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ తన గళం వినిపిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. తన ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధంగా ఉంటారని కొనియాడారు. మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని, మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తైతే రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనమని, ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పామని, చేసి చూపిస్తామని, నాలాలపై ఆక్రమణలు తొలగిస్తామని, మురుగు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

"మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తయితే.. రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనం. ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశాం. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం చేసి చూపిస్తాం. నాలాలపై ఆక్రమణలు తొలగిస్తాం. మురుగు సమస్య లేకుండా చేస్తాం. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటాం. కొన్ని శతాబ్దాలుగా ఈ నగరంలో హిందూ– ముస్లింలు కలిసి జీవిస్తున్నారు. హిందూ–ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోంది" – రేవంత్ రెడ్డి, సీఎం

**గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు**

కొన్ని శతాబ్దాలుగా ఈ నగరంలో హిందూ– ముస్లింలు కలిసి జీవిస్తున్నారని, హిందూ–ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోందని, మూసీ పునరుజ్జీవనం చేపడితే బీజేపీ నేతలు తప్పు పడుతున్నారని వెల్లడించారు. యూపీలో గంగానది, గుజరాత్‌లో సబర్మతి నది ప్రక్షాళన చేపట్టాలేదా?, గంగా, సబర్మతి ప్రాజెక్టులను ప్రశంసించిన నేతలు మూసీ ప్రక్షాళనను ఎందుకు తప్పుపడుతున్నారు నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారని విమర్శించారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**

తననెవవరూ బెదిరించవద్దని, బెదిరిస్తే భయపడనని అన్నారు. స్నేహంతో మాత్రమే తనని గెలవగలరని హితువు పలికారు. తాను ఎవరికీ గులామ్‌ను కాదని దోస్తీకి మాత్రమే గులామ్‌నని సూచించారు. స్నేహం కోసం ఏదైనా చేసే వ్యక్తిని తానని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి గెలుపోటములు సహజమని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ఒవైసీ హాట్ కామెంట్స్**

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నందుకే తాము కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. రేవంత్ రెడ్డిని ఆయన స్టైల్?లోనే పరిపాలన చేయాలని ఒవైసీ సూచించారు. ఇంకా ప్రజల్లోకి రావాలని ఆయన కోరారు. రేవంత్ పాలనలో హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరారు.

**30 నిమిషాల సమయం ఆదా**

చంచల్‌గూడ–సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభంతో చంచల్ గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి. 30 నిమిషాల వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుంది. మొత్తం 3.3 కి.మీ. పొడవురూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణంతో నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఒవైసీ ఆస్పత్రి వరకు ఆటంకం లేకుండా ప్రయాణించవచ్చు.

## రైతుల కోసం పాదయాత్ర చేస్తా

-మొదటిపేజీ తరువాయి

మేరకు కేటీఆర్ మాట్లాడుతూ.. మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. 'పచ్చని పొలాలతో ఉన్న మిర్యాలగూడ ప్రాంతంలో రైతు మహా ధర్నా ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ఆలోచించుకోవాలి. కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయి. రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ ఇచ్చిన హామీ ఏమైంది?, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ. 15 వేలు ఏమైంది?, రైతు బంధు, రైతు బీమా ఎగ్గొట్టింది ఎవరు?, పంటలకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ వాళ్ల రక్తం చల్లుతానని రేవంత్ అంటున్నారు.

కౌలు రైతులకు రైతుబంధు, వరి, పత్తికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, రూ.2,500 మద్దతు ధర ఇస్తామని ప్రకటించారని తెలిపారు. 2022లో వరంగల్‌లో నిర్వహించిన రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిన హామీలను ధర్నాలో ప్రదర్శించారు. కేసీఆర్ అప్పట్లో కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడతారని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుందని హెచ్చరించారని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా కావాలంటే పొలం దగ్గరకే వచ్చేదని, ఇప్పుడు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం, దళితబంధు పోతుందని కేసీఆర్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయని వ్యాఖ్యానించారు .

సాగర్‌లో నీళ్లు ఉన్నా పంటలకు నీళ్లు ఇవ్వాలనే సోయి జిల్లాలో ఉన్న మంత్రులకు లేదు. ఉత్తమ్ నీళ్ల మంత్రి కాదు. రైతుల కళ్లలో నీళ్లు నింపుతున్న మంత్రి. ఎంతటి కరువు పరిస్థితి ఉన్నా గతంలో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాం. నీకు ఓట్లేయడమే ఎడమ కాలువ రైతులు చేసిన తప్పా. ఓటేసిన పాపానికి రైతాంగానికి అన్యాయం చేస్తోంది. రైతులకు యూరియా కూడా దొరకడం లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మీసం మెలేసిన కొండా మురళి!

**రాజకీయంలో ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు**

**పదవులు ఉన్నా... లేకున్నా మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది**

**దేనికీ భయపడం : మురళి ట్వీట్**



**హైదరాబాద్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేసిన నేపథ్యంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మీసం మెలేయడం చర్చనీయాంశంగా మారింది. బర్తరఫ్ వార్త వెలువడిన వెంటనే గురువారం హైదరాబాద్‌లోని తమ నివాసానికి పెద్దఎత్తున చేరుకున్న మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అనుచరుల ముందుకు వచ్చిన మురళి.. చిరునవ్వుతో కనిపించారు. మొదటి అంతస్తు బాలనీలోకి వచ్చిన మురళి.. అందరూ చూస్తుండగానే మీసం మెలేసి, ఇక వెనక్కి తగ్గేది లేదన్న సంకేతాలిచ్చారు. కొండా మురళి చేసిన ఈ సంజ్ఞకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రాజకీయంగా కక్షపూరిత చర్యలు చేపట్టినా తాము భయపడబోమని, తమ వర్గం బలం ఏందో నిరూపిస్తామన్న రీతిలో ఆయన వ్యవహరించారని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ పోరాటాన్ని ఎదురొనేందుకు సిద్ధమనే సంకేతాలిచ్చారని చెప్తున్నారు.

**అన్ని దరిద్రాలు ఒక్కటై మాపై కుట్ర**

అన్ని దరిద్రాలు ఒక్కటై తమపై కుట్రపూరితంగా రాజకీయ దాడులు చేశాయని, కానీ తాము దేనికీ భయపడేది లేదని కొండా మురళి పేర్కొన్నారు. సురేఖను మంత్రివర్గం నుంచి బర్ఫ్ చేసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు. ఈరోజు మేం ఎదుర్కొంటున్న పరిస్థితులు.. రేపు ఇంకెవరికి ఎదురవుతాయో' అని వ్యాఖ్యానించారు. 'మాకు పదవులు ఉన్నా లేకపోయినా, మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది. ప్రతి విషయానికీ మేం వెంటనే స్పందించకపోవచ్చు. కానీ, జరుగుతున్న ప్రతి ఒక్క పరిణామాన్నీ లోతుగా గమనిస్తూనే ఉంటాం' అని పేర్కొన్నారు. ఎంతటి కష్టాన్నైనా తట్టుకుంటాం. మొండిగా ఎదురెళ్తామని వ్యాఖ్యానించారు. మురళి వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి.


తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక




# ఎన్టీఆర్ 'డ్రాగన్'లో షాహిద్ కపూర్, ఆలియా భట్?

ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై–వోల్టేజ్ యాక్షన్ ప్రాజెక్ట్ 'డ్రాగన్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, ప్రముఖ నటి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు అటు బీ టౌన్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో షాహిద్ కపూర్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనుండగా, ఆలియా భట్ కీలకమైన పాత్రలో ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మరియు టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, యువ సుధా ఆర్ట్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# ప్రశాంత్ నీల్ మూవీకి సెన్సార్ కష్టాలు.. రివైజింగ్ కమిటీని ఆశ్రయించిన '418' టీమ్!




అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన హారర్ సినిమా '418' సెన్సార్ బోర్డు అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఈ సినిమాలో హారర్ సీన్లు ఎక్కువగా ఉన్నాయంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అభ్యంతరం తెలపడంతో, మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించారు. కిర్తన్ నాడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 31నే విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. అయితే సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.వీశీజఱవం ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన కిర్తన్ నాడగౌడ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు. అయితే ఒక హారర్ చిత్రంలో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉన్నాయని సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలపడం పట్ల నెటిజన్లు సోషల్ మీడియాలో సంధిస్తున్నారు. 'హారర్ సినిమాలో హారర్ సీన్లు కాక ఇంకేముంటాయి?' అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు.

# టాలీవుడ్‌లో 'లాలో' రీమేక్.. శ్రీకృష్ణుడిగా విజయ్ దేవరకొండ?

గుజరాతీలో సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన 'లాలో -- కృష్ణ సదా సహాయతే' సినిమా తెలుగు రీమేక్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అంకిత్ సకియా దర్శకత్వంలో రూపొందిన ఈ డివోషనల్–డ్రామా చిత్రం గుజరాతీలో రూ. 100 కోట్లకు పైగా వసూలు చేయగా, ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ చిత్రంలో కీలకమైన శ్రీకృష్ణుడి పాత్రలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తారంటూ జోరుగా ప్రచారం జరగగా, తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ఆ స్థానంలో రౌడీ హీరో విజయ్ దేవరకొండ కనిపించనున్నాడని ప్రచారం ఊపందుకుంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఇప్పటికే అలరించిన విజయ్ దేవరకొండ, ఇప్పుడు శ్రీకృష్ణుడి పాత్రలో నటించనున్నాడనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సాధారణ ఆటో డ్రైవర్ జీవితంలో జరిగే ఊహించని పరిణామాలు, ఆధ్యాత్మిక అనుభవాలు, శ్రీకృష్ణుడి నేతృత్వంలో సాగే ఆత్మశోధన ఈ చిత్ర ప్రధానాంశం కావడంతో తెలుగు ప్రేక్షకుల భావోద్వేగాలను హత్తుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణంలో, విజయ్ దేవరకొండ లాంటి యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరో ఈ శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారనే ప్రచారంపై మేకర్స్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.



# చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది - కరీనా కపూర్

బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న డైరా (ఖఝుఎతీఖ) చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.





# 'వీర ధీర సూరన్' దర్శకుడితో కమల్ హాసన్ కొత్త మూవీ!

కోలీవుడ్‌లో ఓ సరికొత్త క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి రానుంది. 'చిత్తా', 'వీర ధీర సూరన్' వంటి విభిన్న చిత్రాలతో టాలెంటెడ్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఎస్.యు. అరుణ్ కుమార్ తాజాగా విశ్వనటుడు ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేయబోతున్నాడు. కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సహజమైన భావోద్వేగాలు, సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను మెప్పించడంలో ప్రత్యేక శైలి కలిగిన ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన టెస్ట్ షూట్ స్టిల్స్ సోషల్ మీడియాలో లీకై నెట్టింట తెగ వైరల్ కాగా, తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో కమల్ హాసన్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, బలమైన కంటెంట్ మరియు రియలిస్టిక్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు అలాగే సాంకేతిక నిపుణుల జాబితాను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223